హైదరాబాద్ వార్త

# సిఎం ప్రజావాణిలో 118 దరఖాస్తులు



ప్రజావాణీలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.జి.చిన్నారెడ్డి

**బేగంపేట, మార్చి 20, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన 209వ సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 118 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 39 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇందిరమ్మ ఇళ్లకు 32, ఇతర శాఖలకు సంబంధించి 28 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణీ ఇన్ చార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా. జి.చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమ స్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్, అదనపు కలెక్టర్ సూర్యప్రకాష్, ఏసీపీ ఉమేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెండు వైపులా నిలిచిన రైళ్లు

### మరోసారి మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్య
### సేవలకు అంతరాయం..ఇబ్బంది పడిన ప్రయాణికులు



**హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** నగరంలో నిత్యం లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చే మెట్రోరైల్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. శుక్రవారం అమీర్‌పేట్-రాయదుర్గం మార్గంలో, జూబ్లీ చెక్ పోస్ట్ మెట్రో స్టేషన్‌లో మెట్రో రైలు నిలిచిపోయింది. దీంతో..రెండు వైపులా రైళ్ల నిలిచిపోయాయి. దాదాపు 12 నమిషాలు జూబ్లీ చెక్ పోస్టు స్టేషన్‌లో మెట్రో రైళ్ల నిలిచిపోయాయి. మరమ్మతుల అనంతరం తిరిగి ట్రైన్ ఆపరేషన్స్ యాదావిధిగా నడిచాయి.రైలు నిలిచిపోవడంతో మెట్రో రైళ్ల రాకపోకల్లో తీవ్ర ఆలస్యం నెలకొంది. దీంతో కొన్ని మెట్రోస్టేషన్లలో ప్రయాణికులు వేచి ఉన్నారు. ఆ తర్వాత సమస్య క్లియర్ చేయడంతో యధావిధిగా మెట్రో సేవలుకొనసాగాయి. ఆలస్యం కావడంతో మెట్రో రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి.వివిధ పనుల నిమిత్తం వేగం వెళ్లవచ్చనే ఉద్దేశంతో మెట్రోను ఆశ్రయించిన ప్రయాణికులు అంతరాయంవల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరచూ మెట్రో సేవలకు అంతరాయం కలుగకుండా మెట్రో యాజమాన్యం సరైన నిర్వాహన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## జనగణన పకడ్బందీగా జరిగేలా చూడాలి

### జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ చంద్రకళ

**హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త:** జనాభా గణన-2027లో ఏ ఒక్కరినీ వదలకుండా, డూప్లికేషన్ లేకుండా చూడాలని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ చంద్రకళ అన్నారు. క్షేత్రస్థాయిలో జనాభా ఉన్నది ఉన్నట్టు నమోదు కావాలన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని సెన్సెస్ 2027 సర్వేపై 60 సర్కిల్ ల పరిధిలో ఛార్జీ క్లర్క్ లుగా నియామకమైజూనియర్ అసిస్టెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, పర్యవేక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సెన్సెస్ 2027 సర్వే రెండు దశల్లో జరుగుతుందన్నారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, గృహ గణన, రెండో దశలో జనాభా గణన ఉంటుందన్నారు. మొదటి దశ పగడ్బందీగా నిర్వహిస్తే రెండో విడత సజావుగా జరుగుతుందని నియమ, నిబంధనల పై పూర్తి అవగాహన పెంపొందించుకొని సెన్సెస్ 2027 పక్కగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ భూ సేకరణపై సమావేశం

### జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి

**హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త:** ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణలో భూయజమానులకు సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పారడైస్ జంక్షన్ నుంచి డైరీఫార్మ్‌వరకు చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పరిహారంపై భూయాజమానులతో డిఎల్ఎన్‌సి సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ల్యాండ్ ప్రొటెక్షన్) టి.రవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వై.సుదర్శన్ పాల్గొని భూ యాజమానులతో పరిహారంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ యజమానులు లేవనెత్తిన అంశాలను పరిగణంలోకి తీసుకోవడంతోపాటు, సమంజసమైన పరిహారం అందేలా చూస్తామన్నారు. స్థలాలు కోల్పోతున్న కుటుంబాల వారి పేరు, స్థలం వివరాల విషయంలో ఉన్న పొరపాట్లను సవరించాకే అవార్డు జారీచేయడం జరుగుతుందని,యజమానులకు చెందిన ప్రతి గుంట, ప్రతి సెంటుకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రొఫెసర్ ఇంట్లో వెండి, బంగారం చోరీ

**జూబ్లీహిల్స్, మార్చి 20, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ ఇంట్లో అగంతకలు బంగారం, వెండి ఆభరణాలను చోరీ చేసిన సంఘటన మధురానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ ఇంజనీర్స్ కాలనీలో నిసవించే వివేక్ కుమార్ పాండే గీతం యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. అతని ఇంట్లోకి గురువారం ఉదయం 11.30 గంటల నుంచి 4.20 గంటల మధ్యలో ఇంటి తాళం పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని 2.765 కిలోల వెండి ఆభరణాలు, 38 గ్రాముల బంగారు ఆభరణాలు చోరికి గురైనట్లు గుర్తించాడు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'గ్రేటర్'కు బడ్జెట్‌లో వరాలు..!

* 'గ్రేటర్'కు బడ్జెట్‌లో వరాలు..!
* మహానగరాభివృద్ధికి రూ. 4754 కోట్లు కేటాయింపు
* మూసీ, మెట్రో, ఫ్యూచర్ సిటీ హైలైట్స్
* కొత్త పింఛన్లకు గ్రీన్‌సిగ్నల్‌తో సింహభాగం సిటీకే..





**హైదరాబాద్ మార్చి 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమ ప్రాధాన్యతనిస్తూ రూ. 3,24,234 కోట్లతో భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నగరానికి అంతంత మాత్రంగానే దక్కాయి. ఇటీవల మూడుగా విభజించిన జిహెచ్ఎంసి, సిఎంసి, ఎంఎంసిలకు ప్రత్యేక నిధులంటూ కనిపించ లేదు. అయితే రాజధాని హైదరాబాద్ రూపురేఖలను మార్చేలా మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ మరియు సరికొత్త భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, కార్యాచరణను ప్రకటించారు. అలాగే కొత్త పింఛన్లకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సింహభాగం సిటీలోనే ఉంటాయి. రానున్న ఎన్నికల వాతావరణానికి ఇవి ఎంతో మేలుచేస్తాయని అధికార పార్టీ భావిస్తోంది. వీటిల్లో కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి.



**మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తున్న మూసీ నది అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవనానికి రూ. 1,500 కోట్లు కేటాయించారు. మొదటి దశ కింద 55 కిలోమీటర్ల మేర నది ప్రక్షాళన చేపట్టనున్నారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుండి గాంధీ సరోవర్ వరకు పనులు జరుగుతాయి. నదిలోకి గోదావరి జలాలను మళ్లించడం ద్వారా ప్రవాహాన్ని పెంచడం, వరద నియంత్రణ, నదీ తీరంలో అంతర్జాతీయ స్థాయి రిక్రియేషన్ సౌకర్యాలను కల్పించడం.మూసీ బఫర్ జోన్‌లో ఉన్న ప్రజలకు మానవీయ కోణంలో నష్టపరిహారం పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జలమండలికి ఉచిత వాటర్ సబ్సిడీ కోసం రూ. 300 కోట్లు, వాటర్ బోర్డు డెవలప్‌మెంట్ వర్క్స్ కోసం రూ. 1450 కోట్లు కేటాయింపులు జరిగాయి.

**హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ..**

నగర రవాణావ్యవస్థను బలోపేతం చేసేందుకు మెట్రోపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మెట్రో టేకోవర్‌లో భాగంగా ఎల్ అండ్ టీ ఆధీనంలో ఉన్న హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోంది. దీని కోసం సుమారు రూ. 15,000 కోట్ల మేర బాధ్యతలను ప్రభుత్వం స్వీకరించనుంది. అదే విధంగా రెండవ దశ కోసం రూ. 600 కోట్లు ప్రాథమికంగా కేటాయించారు. దీంతో పాటు కొత్త కారిడార్లు నిర్మాణంలో భాగంగా పాతబస్తీ, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలకు మెట్రోను అనుసంధానిస్తూ కొత్త మార్గాలను సిద్ధం చేశారు.

**సరికొత్త ఆర్థిక మండలిగా ఫ్యూచర్ సిటీ...**

నగర శివార్లలో సరికొత్త ఆర్థిక మండలిగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కోసం రూ.300 కోట్లు కేటాయింపులు జరిగాయి. దాదాపు 30,000 ఎకరాలలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఈ నగరం రూపుదిద్దుకోనుంది. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అండర్‌గ్రౌండ్ పవర్ సిస్టమ్స్, స్మార్ట్ గ్రిడ్లు , రేడియల్ రోడ్ల అనుసంధానం ద్వారా ఈ నగరాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. కనెక్టివిటీలో భాగంగా మచిలీపట్నం పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా ఈ నగరాన్ని అనుసంధానించాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. హెచ్ఎండిఏ డెవలప్‌మెంట్ కోసం 500 కోట్ల కేటాయింపులు జరిగాయి.

**ఇతర కీలక కేటాయింపులు ఇలా...**

**హెచ్‌సిఐటిఐ పథకం:** హైదరాబాద్ నగర అభివృద్ధికి హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(హెచ్ సిటీ) కింద రూ. 2,654 కోట్లు కేటాయించారు. గత ఏడాది బడ్జెట్‌లో జిహెచ్ఎంసి నుంచి ఎలాంటి ప్రతిపాదన లేకున్నా 2654 కోట్లు కేటాయించగా ఈసారి బడ్జెట్‌లో సైతం ఒక్క అంకె మారకుండా అదే నిధుల్ని బడ్జెట్‌లో పొందుపరిచింది. జిహెచ్ఎంసి, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని రోడ్లు, నాళాల అభివృద్ధికి ఈ నిధులు వెచ్చించే అవకాశం లేకపోలేదు.

## 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో సత్ఫలితాలు

**హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలను అందిస్తోంది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘన వ్యర్థాల సేకరణ, తరలింపు ప్రక్రియలో గణనీయమైన పురోగతి నమోదైంది.మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి నెలలో సగటుగా రోజుకు 1662.99 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను తరలించగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2012.59 మెట్రిక్ టన్నులకు పెరిగింది. అంటే రోజుకు సగటున 349.6 మెట్రిక్ టన్నుల మేర పెరుగుదల నమోదైందని తెలిపారు. ఇది సుమారు 17 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం కావడం, అలాగే రాంకీ సంస్థతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు వాహనాలను ఏర్పాటుచేసి ఘన వ్యర్థాల తొలగింపును వేగవంతం చేయాలని తీసుకున్న నిర్ణయాలు నిలిచాయని మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు.సేకరించిన ఘన వ్యర్థాలను జవహర్ నగర్ డంప్ యార్డ్‌కు వేగంగా తరలించడం జరుగుతుండగా, నగరంలో పరిశుభ్రత మెరుగుపడుతోందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యాచరణ ద్వారా నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందుతున్నాయని తెలిపారు.


ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

## గ్రేటర్ సైబరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :** గ్రేటర్ సైబరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద చూపాలని, ఇప్పటికే మంజూరైన పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సైబరాబాద్ కమిషనర్ సృజనకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశనిర్దేశంలో, ఇంచార్ జ మంత్రి దుద్దిల శ్రీదర్‌బాబు నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. నియోజక వర్గం పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులను ఆదేశించాలని కమిషనర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిజిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, నాయకులు కట్ల శేఖర్‌రెడ్డి, లక్ష్మణ్,దేవరాజ్,,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకులే మార్గదర్శకులు : ఉరిటి వెంకట్రావు

**శేరిలింగంపల్లి,, మార్చి 20 ప్రభాతవార్త :** సమాజ సేవకులే భవిష్యత్ మార్గదర్శకులని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిటి వెంకట్రావు అన్నారు. సామాజిక సౌహార్థాన్ని ప్రోత్సహించటంలో భాగంగా ఉరిటి వెంకట్రావు ఆధ్వర్యంలో చందానగర్ పరిసర ప్రాంతాల్లోని సుమారు 10 మసీదుల ఇమామ్‌లు, మౌజన్లకు తన నివాసంలో సత్కర కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఉరిటి వెంకట్రావు మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేస్తున్న మార్గదర్శకుల సేవలను గుర్తించేందుకే ఇమామ్‌లు,మౌజన్లను సత్కరిస్తున్నామని, వారికి సత్కరించటం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఇమామ్‌లు, మౌజన్ల సేవలు చిరస్మరణీయమని, సానుకూల వాతావరణంలో వారికి సత్కరించుకోవడం ఐక్యత, సౌహార్థాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 'హిల్స్'లో చిక్కని బంగారం దొంగలు

### దొంగలు పోలీసుల్లా ఆలోచిస్తున్నారా..!

**జూబ్లీహిల్స్, మార్చి 20 ప్రభాతవార్త :** దొంగలు పోలీసుల్లా ఆలోచిస్తున్నారా..! దొంగతనం చేసిన తరువాత పోలీసులు ఏ విధంగా దర్యాప్తు చేస్తారు.. ఎలా ముందుకెళ్తారు.. ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటారు.. ఎలా నేరాన్ని ఛేదిస్తారు.. ఎక్కడ, ఎప్పుడు, ఎలా పట్టు కుంటారు.. ఇవే అంశాలను ఇప్పుడు దొంగలు ఆలోచించడమే కాదు.. అమలు చేస్తున్నట్లు కనిపి స్తుంది.. ఎంత పెద్ద నేరం చేసినా ఎక్కడో ఒక దగ్గర పోలీసులకు చిక్కకతప్పదు.. కాని, ఇటీవల చోటుచేసుకున్న సంఘటనల్లో దొంగలు పోలీసు లకు చిక్కకుండా తప్పించుకోవడం ఆలోచింపజే స్తుంది.. పోలీసులు దొంగలను పట్టుకోవడానికి కొత్తగా ఏం చేయాలనే అంశాలపై ఇప్పుడు దృష్టి పెట్టాల్సి న అవసరం ఏర్పడుతుంది.

- ఒక ప్రముఖ వ్యక్తికి వ్యక్తిగత సహాయకుడినంటూ ఒక నగల వ్యాపారికి ఏకంగా కిలో ఆభర ణాలు అంటగట్టి అసలు ఆభరణాలతో బంజారా హిల్స్ ఠాణా పరిధిలో ఒక నిందితుడు ఉడాయించాడు.. ఫిబ్రవరి చివరి వారంలో బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లో నివసించే ఒక నగల వ్యాపారి లక్ష్మీకావ్యను శ్రీనాథ్‌రాఠీ అలియాస్ అంకిత్ మోసానికి పాల్పడి కిలో బంగారు ఆభరణాల స్థానంలో తన మనుషుల ద్వారా నకిలీ బంగారు రాయిని అంటగట్టాడు. ఈ సంఘటనలో ఇద్దరు నిందితు లను బంజారాహిల్స్ క్రైం పోలీసులు అరెస్ట్‌చేసినప్పటికి ప్రధాన సూత్రధారి రాఠీ పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నాడు. నెల రోజులు కావొస్తున్నా పోలీసులు అతని జాడను గుర్తించలేక పోతున్నారు. దీనికితోడు కోర్టులో ఎప్పటికప్పుడు రిట్ పిటిషన్లు వేయడం, ముందస్తు బెయిలుకు దరఖాస్తు చేసుకోవడం చేస్తున్నారు. పూణేలో ఆన్ లైన్ పాఠాలు చెప్పే అతను చాలా కాలంగా పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు. సాంకేతికంగా పోలీసులకు చిక్కకుండా తన తెలివితేటలను ప్రద ర్శిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ తప్పించుకుంటున్నారు. ఇతని కోసం పోలీసులు గాలిస్తున్నా జాడను కనుగొనలేకపోతున్నారు.

- గత నెలలోనే జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్‌లో ఒక వ్యాపారి ఇంట్లో నేపాలి ముఠా చోరీకి పాల్ప డింది. ఈ క్రమంలోనే పోలీసులు సంఘటనా స్థలం లో స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ ఆధారంగా నిందితుల జాడను గుర్తించారు. 48 గంటల్లోనే నిందితులను, వారు దోచెకెళ్లిన దాదాపు రూ. 2 కోట్ల మేర ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారి మినహా మిగిలిన అందరూ నిందితులు పట్టుబడ్డారు. అయితే తాజాగా జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 25లో మరో వ్యాపారి ఇంట్లో దాదాపు రూ. 2 కోట్లకుపైగా ఆభరణాల చోరీకిపాల్పడిన నేపాలి ముఠా ఇప్పుడు పోలీసులకు చిక్కకుండా సవాల్ విసురుతుంది. చోరీ అనంతరం నిందితులు రైల్వే స్టేషన్‌లోకి వెళ్లడం పది నిమిషాల తరువాత సీసీ కెమెరాలకు చిక్కకుండా బయటకు రావడం, అక్కడి నుంచి కారులో నాగపూర్‌కు వెళ్లడం, అక్కడ సైతం రైల్వే స్టేషన్‌లోకి వెళ్లి తిరిగి సీసీ కెమెరాలకు చిక్కకుండా బయటకు వచ్చారు. వీటన్నింటిని దర్యాప్తు చేస్తున్న పోలీసులు గుర్తించారు అయితే పోలీసుల కళ్లుకప్పేందుకు నిందితులు ఇలా ప్రయత్నించరనేది స్పష్టమవుతుంది. మరోవైపు నేపాల్ సరిహద్దులో ఎక్కడెక్కడ పోలీసులు నిఘా పెడుతారో సైతం నిందితులు ఊహించనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సాధారణంగా చోరీ అనం తరం నేపాల్ నిందితులు నేరుగా వివిధ మార్గాల ద్వారా నేపాల్ హద్దులకు చేరుకుంటారు. ఈసారి సరిహద్దులోని పలు ప్రాంతాలపై దృష్టి పెట్టిన పోలీసుల కళ్లగప్పి నిందితులు నేపాల్ హద్దులు దాటినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులు నేపాల్ లోపల జిల్లా ప్రాం తంలో నిందితుల కోసం గాలిస్తున్నారు. పోలీసుల కంటే నిందితులు ఒక అడుగు ముందుగా ఆలోచించడం వల్లే వారు చిక్క కుండా తప్పించుకుంటు న్నారా అనే అనుమానాలు ఇప్పుడు శాఖాపరం గానూ వినిపిస్తున్నాయి. మరి పోలీసులు ఎలాంటి ఎత్తులు వేసి నిందితులను పట్టుకొని కేసును ఛేది స్తారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఎంతటి నేరస్థుడైన ఒకరోజు అటుఇటుగా తప్పకుండా చిక్కుతారని ఒక పోలీసు అధికారి వ్యాఖ్యానించారు.


పోలీసులకు చిక్కని దొంగలు(ఏఐ చిత్రం)

# నేడే ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగ

**చార్మినార్, మార్చి 20 ప్రభాతవార్త:** ఆకాశంలో నెలవంక కనిపించటంతో ముస్లింలు ఈనెల 21వ తేదీ శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్ పండుగ)ను భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. గత నెల 19వ తేదీన పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. నెలరోజులపాటు ముస్లింలు ఉపవాస దీక్షలు నిర్వహించారు. ప్రతీ రోజు సాయంత్రం ఉపవాసదీక్షలు విడిచిపెట్టిన అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. శుక్రవారం రా త్రి ఆకాశంలో నెలవంక కనిపించటంతో ముస్లి ంలు శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్ పండుగ)ను జరుపుకోనున్నారు. హైదరాబాద్ పాత నగరంలో పండుగ వాతావరణం కనిపించింది. ముస్లింలు ఒకరికి ఒకరూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కాగా పాతబస్తీలోని మార్కెట్లలో వస్తువులు ఖరీదు చేయటానికి రావటంతో మార్కెట్లు కిక్కిరిసిపోయాయి. బహదూర్‌పుర శివారులోని మీరాలం చారిత్రక ఈద్గా, మక్కా మసీదులో శనివారం ఉదయం లక్షలాది మంది ముస్లింలు సామూహిక ప్రార్ధనలు నిర్వహించనున్నారు. మీరాలంలోని ఈద్గాలో మక్కామసీదు కతీబ్ మహ్మద్ రిజ్వాన్ ఖురేషీ, మక్కామసీదులో ఇమామ్ హఫీజ్ మహ్మద్ లతీఫ్‌లు శనివారం ఉదయం పది గంటలకు ప్రార్ధనలు చేయించనున్నారని మక్కామసీదు మేనేజర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను వేరే ప్రాంతాలుమీదుగా మళ్లిస్తున్నారు. వక్ఫ్‌బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. చార్మినార్ జోన్ పోలీసులు పాతబస్తీలో భద్రతా ఏర్పాట్లు చేశారు.కాగా రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా జుముతుల్ విదా ప్రార్ధనలు జరిగాయి. మక్కామసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో వేలాది మంది ముస్లింలు పాల్గొన్నారు. పాతనగరంలోని షాపులు, దుకాణాలలో విపరీతమైన రద్దీ కనిపించింది.

### పాతనగరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు


మక్కామసీదులో జరిగిన ప్రార్ధనలు చేస్తున్న ముస్లింలు


చార్మినార్ వద్ద షాపింగ్ చేస్తున్న ముస్లింలు


సమావేశంలో మాట్లాడుతున్న భీమ్‌రావ్

## ఎమ్మెల్యే శామేల్ ఇంటిపైన దాడి చేసినవారిని తక్షణమే అరెస్టు చేయాలి

**సైఫాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే మందుల శామేల్‌పై కొంత మంది దుండగులు దాడి చేయడాన్ని మాదిగ జాగృతి సంఘం తీవ్రంగా ఖండించింది. దాడిచేసిన దుండగులను తక్షణమే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని సంఘం డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని సంఘం ఉపాధ్యక్షుడు పల్లె భీమ్‌రావ్, నాయకులు లింగస్వామి, మల్లేష్, శివరాజ్, రమేష్ తదితరులు హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ శ్యామూల్ ఇంట్లో లేని సమయంలో కొంతమంది దుండగులు వచ్చి కోడిగుడ్లు, టమాట, రాళ్లతో దాడిచేసి ఇంట్లోని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం జరిగిందని ఆరోపించారు. ఒక సందర్భంలో శ్యామూల్ కొన్ని వ్యాఖ్యలు చేయడం జరిగిందని, దానికి సంబంధించి ఆయన క్షమాపణలు కూడా చెప్పారని వారన్నారు. అయినప్పటికీ దుండగులు ఆయన ఇంటిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యేపై దాడి జరిగితే ముఖ్యమంత్రిగాని, ప్రతినిధులుగాని ఖండించక పోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా శ్యామూల్‌కు తగిన భద్రత కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీకి చైర్‌పర్సన్‌గా మహిళను నియమించాలి


మాట్లాడుతున్న డా. మంచాల లింగస్వామి

**సైఫాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్‌పర్సన్‌గా మహిళలకు అవకాశం కల్పించాలని, అందునా మాల సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఇవ్వాలని పలు దళిత, ప్రజా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మాల ప్రజాఫ్రంట్ చైర్మన్, డా. మంచాల లింగస్వామి, సంఘాల ప్రతినిధులు దాసరి విశాల్ విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ గత పుష్కర కాలంగా కమిటీకి కేవలం పురుషులకు మాత్రమే ప్రభుత్వం అవకాశం కల్పించి, మహిళల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. 2015లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళకు కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారని, ఆనాటి నుంచి నేటి వరకు మహిళలకు అవకాశం కల్పించలేదన్నారు. వచ్చే ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీకి అంబేద్కర్ వాది, దళిత నాయకురాలు, మాల సామాజిక వర్గానికి చెందిన సుద్దమల అంజలి కుమారికి ప్రభుత్వం కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నామని ప్రకటించిన ప్రభుత్వం కమిటీ విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నదన్నారు. కమిటికి ఛైర్‌పర్సన్‌గా అంజలికుమారిని నియమించాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాజమణి, సౌభాగ్య, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌లు, రహదారుల ఆక్రమణలపై చర్యలు

**జీడిమెట్ల, మార్చి 20, ప్రభాతవార్త :** గాజులరామారం సర్కిల్ పరిధిలో దుకాణ యజమానులు ఫుట్‌పాత్‌లు, రహదారులను ఆక్రమించుకోవడం జరుగుతున్నట్లు మున్సిపల్ అధికారులు గుర్తించారు. ఆక్రమణల కారణంగా పాదచారులు నడవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురై గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. పాదచారుల ఇబ్బందులను నివారించేందుకు దుకాణ యజమానులు చేసిన ఆక్రమణలను తొలగించి, ఫుట్‌పాత్‌లపై స్వేచ్ఛగా నడిచే అవకాశం కల్పించడంతోపాటు, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు చర్యలు చేపడుతున్నట్లు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, కుత్బుల్లాపూర్ జోన్, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ తెలిపారు. ఈ క్రమంలో ఆక్రమించిన ఫుట్‌పాత్‌లు, రహదారులను ఖాళీ చేయాలని కోరుతూ ఆడియో రికార్డింగ్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. సూచనలను పాటించని పక్షంలో, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఆక్రమించిన ఫుట్‌పాత్‌లు, రహదారులపై ఉంచిన వస్తువులను బలవంతంగా స్వాధీనం చేసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి దుకాణ యజమానులు పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ అధికారులు కోరారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత


బాధితుని బంధువులకు 4లక్షల చెక్కును అందిస్తున్న చిన్నారెడ్డి

**బేగంపేట, మార్చి 20, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి హైదరాబాద్‌కు చెందిన ధర్మవరపు సుజాతకు నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సిఎం ప్రజావాణీ ఇన్‌చార్జ్ డా. జి.చిన్నారెడ్డి అందజేసారు. పేషెంట్ తరుపున వారి బంధువులు చెక్కును అందుకున్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి ఈ చెక్కును అందజేసారు. కష్టకాలంలో ఉన్న పేషెంట్ సుజాతను ఇంత భారీ మొత్తంలో సీఎం ఆర్ ఎఫ్ డబ్బులు ఇప్పించి ఆదుకున్న చిన్నారెడ్డికి పేషెంట్ తో సహా వారి బంధువులు ధన్యవాదాలు తెలియజేసారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**నాచారం, మార్చి 20 ప్రభాతవార్త :** నాచారం హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువును ఖాళీ చేసి అభివృద్ధి పనులు ప్రారంభించడంపై స్థానిక ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో చెరువుకట్టపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ఉప్పల్ నల్లచెరువు వద్ద జరుగుతున్న పనుల్లో భాగంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. ఈ కారణంగా చెరువులోని నీటిని పూర్తిగా విడుదల చేయడం సాధ్యంకాలేదని, అయితే రిటైనింగ్ వాల్ పనులు పూర్తయ్యాక పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేసేలా గేట్లు తెరవనున్నట్లు అధికారులు హామీ ఇచ్చారని పేర్కొన్నారు.


ఎమ్మెల్యే బీఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శాంతి

# పేదల ఆకలి తీర్చడం గొప్ప పుణ్యకార్యం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సంజీవరెడ్డినగర్, మార్చి 20, ప్రభాతవార్త:** ఆకలితో అలమటిస్తున్న అనేకమంది పేదల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని బికె గూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పంపిణీ, చలివేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం వేసవి కాలంలో 70 రోజుల పాటు రుచికరమైన భోజనాన్ని పేదలకు అందిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం వయసును లెక్కచేయకుండా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యాన్ని ఆయన అభినందించారు. రాష్ట్రంలో అనేకమంది సీనియర్ సిటిజన్‌లు ఉన్నప్పటికీ సనత్‌నగర్‌లోని సీనియర్ సిటిజన్‌లు తమ సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారని అన్నారు. కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప సంకల్పం అన్నారు. ఇక్కడ భోజనం తిని ఆకలి తీర్చుకుంటున్న పేదలు తమ జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని చెప్పారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

**జీవితాంతం నా గుండెల్లో ఉంటారు....**

సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న సీనియర్ సిటిజన్‌లు జీవితాంతం నా గుండెల్లో ఉంటారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వయసులో నాకంటే పెద్దవారు మీ ఆశీస్సులు నాపై ఉండాలని కోరారు. తనను కలవడానికి వచ్చినప్పుడు శాలువాల కోసం డబ్బు వృధా చేయవద్దన్నారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్యరీత్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారథి, సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, హన్మంతరావు, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు దూబే, సభ్యులు మానిక్‌రావుపాటిల్, సాయి, నాయకులు సురేష్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అశోక్‌యాదవ్, రాజేష్ ముదిరాజ్, ఆనంతరెడ్డి, సహదేవ్‌గౌడ్, ఆర్‌సి కుమార్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కొలకలూరి ఇనాక్

## ఘనంగా పరాభవ ఉగాది కవి సమ్మేళనం

**చిక్కడపల్లి, మార్చి 20(ప్రభాతవార్త) :** సంగీత సాహిత్య సాంస్కృతిక సమన్వయ సంస్థ ఆధ్వర్యంలో శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు శుక్రవారం శ్రీ వాల్మీకి మహర్షి సాంస్కృతిక సంస్థ గౌరవ అధ్యక్షులు, మైన్స్ అండ్ జియాలజీ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కవి సమ్మేళనం, సంగీత, సాహిత్య విభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త, పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఉగాది విశిష్టతను వివరిస్తూ, కవులందరినీ అభినందించారు. అనంతరం జరిగిన ఉగాది కవి సమ్మేళనానికి డాక్టర్ రవీంద్ర బాబు అరవ నేతృత్వం వహించగా, సుమారు 45 మంది కవులు, కవయిత్రులు తమ స్వీయ కవితలను చదివి వినిపించారు. జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిటైర్డ్ టెక్నికల్ అసిస్టెంట్ మహమ్మద్ గౌస్.. తొలి తెలంగాణ కవయిత్రి కుప్పాంబిక సాహిత్యంపై ప్రసంగించారు. ఇదే వేదికపై సంక్రాంతి కవితల పోటీ విజేతలు ఎస్. రత్న లక్ష్మి (ప్రథమ), మోచర్ల రామలక్ష్మి (ద్వితీయ), కొప్పుల ప్రసాద్, పి. పద్మావతి (తృతీయ) లకు బహుమతులు అందజేశారు. స్వర సామ్రాట్ డాక్టర్ శరత్ చంద్ర సారథ్యంలో జరిగిన ఆపాత మధురాలు కార్యక్రమంలో గాన కళా సరస్వతి శివ రమ్య ధరణి ప్రగడ, యువ గాయక రత్న ఎం.ఎల్. రావు తమ మధుర గాత్రంతో ప్రేక్షకులను అలరించారు. వీరికి శివరామకృష్ణ తబలా సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎల్. కృష్ణారెడ్డి, కోగంటి ఉషారాణి, విజయరామరాజు, విజయలక్ష్మి తదితర ప్రముఖులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడి పశువులలో అధిక పాల ఉత్పత్తిపై శిక్షణ

**అత్తాపూర్ మార్చి 20,ప్రభాతవార్త :** పి.వి. నరసింహారావు తెలంగాణ, పశువైద్య విశ్వవిద్యాలయంలోని పశుపోషణ విభాగం, ఐసిఎఆర్ జాతీయ మాంస పరిశోధన స్థానం ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల యువత కు "పాడి పశువులలో అధిక పాల ఉత్పత్తి మరియు పునరుత్పత్తి సామర్థం కోసం పోషణలో మెళకువలు" అనే అంశంపై ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువుల ఉత్పాదకతను పెంచడంలో సరైన సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను పోషణ విభాగం అధిపతి డా.డి నాగలక్ష్మి వివరించారు. ముఖ్యంగా పాడి పశువులకు అవసరమైన ఖనిజ లవణాలు, విటమిన్లు మరియు నాణ్యమైన మేత అందించడం ద్వారా పాల దిగుబడిని పెంచడమే కాకుండా, వాటి పునరుత్పత్తి సామర్థ్యాన్ని ఎలా మెరుగుపరచుకోవచ్చో శాస్త్రీయంగా వివరించారు. పశుపోషకులు ఆధునిక పోషణ పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా ఎన్ నళిని కుమారి.. డా జె నరసింహ , డా అలెగ్జాండర్,. డా ఏ సుధీర్ బాబు మరియు డా రామకృష్ణ సి.. పాల్గొన్నారు. రాష్ట్రం లోని వివిధ జిల్లాలకు చెందిన ఔత్సాహిక రైతులు పాల్గొన్నారు


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు


బండి రమేష్‌ను కలిసిన బుడగ జంగాల కుటుంబాల

## బుడగ జంగాలకు ఇళ్ల స్థలాలు అందిస్తాం

### టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 20, ప్రభాతవార్త :** అర్హులైన బుడగ జంగాల కుటుంబాలకు నివాస స్థలాలు వచ్చేలా చూస్తామని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇంటిలో ఉన్న వీరు ఇటీవల దాకా కైతలాపూర్ 995 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసముండేవారు. కాగా రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు ఈ స్థలం ప్రభుత్వానిదని తెలియజేస్తూ వారికి ఖాళీ చేయాల్సిందిగా చెప్పడంతో వీరిని ఖాళీ చేయించారు. దీంతో మీరు రోడ్డున పడ్డారు. ఈ విషయమై వారు శుక్రవారం రమేష్‌ని ఆయన కూకట్‌పల్లిలోని శ్రీ హేమ దుర్గా పార్టీ కార్యాలయంలో కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. దీంతో స్పందించిన ఆయన ఎమ్మార్వో స్వామికి ఫోన్‌చేసి మాట్లాడారు. వీరి పరిస్థితిపై చర్చించారు. ప్రభుత్వ స్థలం ఎక్కడైనా ఖాళీ ఉంటే వీరికి అక్కడ చూపించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ రాజమణి పదవీ విరమణ సభ

**చిక్కడపల్లి మార్చి 20(ప్రభాతవార్త):** హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ పరిధిలోని బేగంపేట బ్రాంచ్ లైబ్రరీలో రికార్డ్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డి. రాజమణి పదవీ విరమణ సభ శుక్రవారం జరిగింది. అశోక్ నగర్ నగర కేంద్ర గ్రంథాలయ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ చైర్మన్ కెసిరెడ్డి ఉపేందర్ రెడ్డి హాజరై, రాజమణిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఉద్యోగ సంఘం అధ్యక్షుడు తెలంగాణ గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ ఫోరం నాయకులు శాగంటి అయోధ్య అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజమణి తన సేవా కాలంలో అత్యంత అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ వరప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేంద్ర, కోశాధికారి రామ్ మోహన్, మహేష్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, కృష్ణారెడ్డి తదితరులు ప్రసంగించారు. రాజమణి గ్రంథాలయ అభివృద్ధికి అందించిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ఈ సన్మాన వేడుకలో సీనియర్ లైబ్రేరియన్స్ (గ్రేడ్I) సుబ్బలక్ష్మి, చంద్రకళ, వెంకటేశ్వర రెడ్డి, మహీందర్ తో పాటు పలువురు సంఘ ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆమెకు భావోద్వేగపూరిత వీడ్కోలు పలికారు.


రాజమణిని సత్కరిస్తున్న సంస్థ చైర్మన్ కెసిరెడ్డి ఉపేందర్ రెడ్డి ఉపేందర్ రెడ్డి

# అదృశ్యం.. అంతకముందే డబ్బు మాయం..!

- కొటక్ బ్యాంకు రీజనల్ సేల్స్ మేనేజర్‌పై కాచీగూడలో కేసు నమోదు
- అదృశ్యమయ్యాడంటూ అతని భార్య ఎస్సార్‌నగర్ ఠాణాలో ఫిర్యాదు

**జూబ్లీహిల్స్, మార్చి 20, ప్రభాతవార్త**

బంగారు రుణ విభాగానికి సంబంధించిన వ్యవహారంలో డిస్ట్రిబ్యూటర్‌ను మోసగించి రూ. 27 లక్షలకు పైగా సొమ్మును వ్యక్తిగతంగా భార్య ఖాతాలోకి మళ్లించుకున్నాడు ఒక బ్యాంకు రీజనల్ సేల్స్ మేనేజర్. ఈ వ్యవహారంపై ఒకవైపు బాధిత డిస్ట్రిబ్యూటర్ కాచీగూడ ఠాణాలో ఫిర్యాదు చేశారు. అంతలోనే భర్త అదృశ్యమయ్యాడంటూ భార్య సరికొత్త ఎత్తుగడతో మరో ఠాణాలో ఫిర్యాదు చేశారు. రోజులు గడుస్తున్నా అటు కాచీగూడ ఠాణా పోలీసులు, ఇటు ఎస్సార్‌నగర్ ఠాణా పోలీసులు ఆయా కేసుల్లో ఎలాంటి పురోగతి సాధించకపోవడం గమనార్హం. వివరాల్లోకి వెళితే.. బర్కత్‌పుర ప్రాంతంలో నివసించే ఆర్.శ్రీదేవి 2025 డిసెంబర్‌లో కొటక్ బ్యాంక్‌తో కలిసి స్ఫైస్ మనీ కంపెనీకి అధికారిక డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తున్నారు. మూడు నెలలుగా కొటక్ బ్యాంక్ రీజినల్ సేల్స్ మేనేజర్ జీఎస్ రవికుమార్ గోల్డ్ లోన్ ప్రాసెసింగ్‌లో స్ఫైస్ మనీ కంపెనీతో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. గోల్డ్ లోన్ రెన్యువల్స్, కొత్త లీడ్స్ గురించి ఆయన వారికి వివరాలు అందించేవారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 20న రూ.27,15,000 విలువైన గోల్డ్ లోన్ లీడ్ గురించి రవి స్పైస్ మనీకి సమాచారం ఇచ్చి నమ్మించాడు. ఆయన మాటలన నమ్మి ఫిబ్రవరి 25న శ్రీదేవి తన వ్యక్తిగత ఖాతా నుంచి ఆ మొత్తాన్ని అమీర్‌పేటలో శిరీష పేరుతో ఉన్న ఖాతాకు ఆర్‌టీజీఎస్ ద్వారా బదిలీ చేశారు. అప్పటి నుంచి రవి ఫోన్‌లో అందుబాటులో లేకపోవడంతో అనుమానం వచ్చి విచారించగా ఖాతా రవి భార్యకు చెందిందిగా గుర్తించారు. ఫిబ్రవరి 27న రవి నివాసానికి వెళ్లగా, డబ్బును వ్యక్తిగత అవసరాలకు తన భార్య ఖాతాకు పంపినట్లు అంగీకరించి, మార్చి 2లోపు తిరిగి చెల్లిస్తానని హామీనిచ్చాడు. డబ్బు తిరిగి రాకపోవడంతోపాటు, రవి అదృశ్యమయ్యాడని, అతని భార్య సరైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చిన శ్రీదేవి కాచీగూడ పోలీసులతోపాటు సికింద్రాబాద్ జోన్ డీసీపీకి జీఎస్ రవికుమార్ తోపాటు అతని భార్య శిరీషపై ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఈ నెల 3న రాత్రి 10.30 గంటలకు బ్యాంకు నేషనల్ సేల్స్ మేనేజర్ గౌరవ్ అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ హోటల్‌కు వస్తున్నారని, ల్యాప్‌టాప్ అప్పగించి వస్తానంటూ తన భర్త రవి కుమార్ వెళ్లి తిరిగి రాలేదని అతని భార్య గొర్లి శ్యామల శిరీష ఎస్సార్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రెండుకేసుల్లో పోలీసులు ఒక్క అడుగు సైతం ముందుకు వేయలేదు. అటు మోసానికి పాల్పడ్డాడంటూ కాచీగూడలో ఇచ్చిన ఫిర్యాదుపై ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. మరోవైపు తన భర్త కనిపించడం లేదంటూ 17 రోజుల కిందట భార్య ఫిర్యాదు చేసినా పోలీసులు ఇంతవరకు చిన్నపాటి ఆధారాన్ని కనుగొనలేకపోయారు.


బ్యాంకు రీజనల్ సేల్స్ మేనేజర్ రవికుమార్


మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతంరావు

## రామరాజ్య స్థాపనకు పునరంకితం కావాలి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతంరావు

**హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త :** శ్రీరామరాజ్య పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ ఎన్. గౌతంరావు పిలుపు నిచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన అంబర్‌పేట ఎంసిహెచ్ మైదానం నుంచి కాచిగూడ చౌరస్తా వీర సావర్కర్ విగ్రహం వరకు శ్రీ సీతారాముల శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. శుక్రవారం కాచిగూడ తుల్జాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవ కమిటీ కన్వీనర్లు కన్నె ఉమారమేష్‌యాదవ్, ఇందు శేఖర్, కెంచే రవికుమార్, మల్లికార్జున్లతోకలిసి ఆయన మాట్లాడారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శనీయమని అన్నారు. శ్రీరామరాజ్యం గూర్చి ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. శోభాయాత్ర సందర్భంగా రోడ్లపైన, చౌరస్తాల్లో స్వాగత వేదికలను ఏర్పాటుచేసి మన సంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్ర విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎ.అజయ్‌కుమార్, కేశబోయిన శ్రీధర్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, సి. నందకిషోర్ యాదవ్, శ్యామ్‌రాజ్, ఎక్కాల కన్నా, సుబాష్ పటేల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : ముండ్రాయి శ్రీనివాస్

**గన్‌ఫౌండ్రి, మార్చి 20 ప్రభాతవార్త:** ఖైరతాబాద్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఆ పార్టీ సీనియర్ నాయకులు ముండ్రాయి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ శ్రీనివాస్ నూతన కార్యదర్శిగా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించినందుకు ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్నకు, ఖైరతాబాద్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మోతారోహిత్ ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకువెళ్లి మహానగరంలో రాబోయే ఎన్నికలకు కాంగ్రెస్‌పార్టీని తనవంతుగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

## 27వ చాదర్‌ఘాట్‌లో సీతారామ కళ్యాణోత్సవం


ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న రామాలయ కమిటి

**బేగంబజార్, మార్చి 20 ప్రభాతవార్త:** సీతారామ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రామాలయం కళ్యాణ మండపం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదిన చాదర్‌ఘాట్ సీతారామ కళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ ముత్యాల గోవింద్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో సీతారామ కళ్యాణోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. కళ్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు ఆలయంలో సంప్రదించాలని పిలుపునిచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవంలో సీతారాములకు ఒడి బియ్యం పోసేవారు టోకెన్ నెంబర్ తీసుకోవాలని భక్తులకు సూచించారు. స్వామివారికి విరాళాలు, ప్రసాదానికి వస్తువులను ఇచ్చే భక్తులు రశీదు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యానిష్టు నారు, రామాలయ కళ్యాణ మండపం ట్రస్ట్‌వైస్ చైర్మన్ విజయసాయి, సెక్రటరీ పి.శివ, కోశాధికారి వల్లాల సాయిబాబా, కె.ఎం.సంతోష్, రవి పాల్గొన్నారు.

## పురానాపూల్‌లో ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

**అఫ్జల్‌గంజ్, మార్చి 20ప్రభాతవార్త:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పురానాపూల్ డివిజన్ పరిధిలోని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పురానాపూల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌లతోపాటు మజ్లీస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముస్లింలు పాల్గొన్నారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని తెలుపుతుందన్నారు.

## బడ్జెట్‌లో యువజన రంగానికి అన్యాయం

### ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి, కల్లూరు ధర్మేంద్ర

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువజన రంగానికి తీవ్ర అన్యాయం చేశారని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి, కల్లూరు ధర్మేంద్రలు ఆరోపించారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యువతపై ప్రభుత్వానికి బాధ్యత లేకుండా ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని, విద్యార్థులను, యువతను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, యువజనానికి జీరో ప్రాధాన్యత ఇచ్చి, బడ్జెట్‌కు జీరో న్యాయం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగభృతిపై ఒక్కమాట కూడా లేదని, కాంట్రాక్ట్ ఉద్యోగాలతో యువత భవిష్యత్ నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్‌యువ వికాస పథకం కేవలం అధికార పార్టీ కార్యకర్తల పథకమని విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌ను సైతం బడ్జెట్‌లో ప్రకటించకపోవటం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ సైతం వ్యవహరిస్తోందని, ఇదే ధోరణి కొనసాగితే కాంగ్రెస్‌ను సైతం ఓడించటం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ తీవ్ర యువతను తీవ్ర నిరాశకు గురిచేసిందని, యువత హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నేతలు నెర్లకంటి శ్రీకాంత్, టి.సత్యప్రసాద్, మహేందర్, బిజ్జ శ్రీనివాసులు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వలి ఉల్లా ఖాద్రీ



సిసిరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## మోండా డివిజన్ అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే

**అడ్డగుట్ట, మార్చి 20 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మోండా డివిజన్‌లోని పలు ప్రాంతాలను అభివృద్ధి పర్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ పాస్ పోర్ట్ ప్రధాన కార్యాలయం పరిసర ప్రాంతాల్లో రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ దాకూనాయక్, కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్‌యాదవ్, వైష్ణవియాదవ్, బద్రినాథ్‌యాదవ్, ఆర్.డి.నాగేశ్‌యాదవ్, టెంపుల్ చైర్మన్లు అరవింద్‌యాదవ్, అల్లాడి గౌరిశంకర్, వెంకట్‌రాజు, నాయకులు నందికంటి రవి, శేఖర్‌ముదిరాజ్, బాబురావ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

**ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...**

**కంటోన్మెంట్, మార్చి 20 ప్రభాతవార్త:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోయిన్‌పల్లి పెన్షన్‌లైన్‌లోని మజీద్ వద్ద నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగకు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో విందు కోసం బడ్జెట్‌ను కేటాయించడంతోపాటు రంజాన్ తోఫా కిట్లను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బేగంపేట ఏసీపీ గోపాలక్రిష్ణమూర్తి, బోయిన్‌పల్లి సిఐ తిరుపతిరాజు, ముస్లిం నాయకులు షకీబ్ హుస్సేన్, ఇమ్రాన్, ఆజామ్, పాల్గొన్నారు.

**62 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత...**

**కంటోన్మెంట్,మార్చి 20 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు మృత్యువాతపడకుండా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెరుగైన వైద్యానికి 62 మందికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.

## భండారి లేఅవుట్‌లో సమస్యలు పరిష్కరించాలి

**నిజాంపేట్, మార్చి 20, ప్రభాతవార్త :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని భండారి లేఔట్ ప్రాంతంలో పెరుగుతున్న దోమల సమస్యపై స్థానిక ప్రజలు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి తమ సమస్యలను వివరించారు. కాలనీలో దోమల బెడద అధికంగా ఉండటంతో సాయంత్రం 5 గంటల తర్వాత బయటకు రావడానికే ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల తరఫున ప్రతినిధులు మాట్లాడుతూ కాలనీలో ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని కోరారు. అవసరమైతే ఎమ్మెల్యే సొంత నిధులతో అయినా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే కాలనీ వాసులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మల్లన్న టెంపుల్ సమీపంలో రోడ్డుపై ఉన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చందుముదిరాజ్, భండారి లేఔట్ 29వ డివిజన్ బీఆర్ఎస్ (ప్రెసిడెంట్(ఎన్ఎంసీ) నరసింహ రాజు, రవి, కరుణాకర్ పాల్గొన్నారు.

## డమరుకం నుంచే సమస్త వేదాలు, సృష్టి ఉద్భవించాయి

### హర్యానా రాష్ట్ర పూర్వ గవర్నరు బండారు దత్తాత్రేయ

**రవీంద్రభారతి, మార్చి 20 ప్రభాతవార్త**

డమరుకం నుంచే సమస్త వేదాలు, నాదాలు, సృష్టి ఉద్భవించాయని హర్యానా రాష్ట్ర పూర్వ గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు. సాహిత్య సంగీత అన్నిరకాల భారతీయ సనాతన మూలాలకు ప్రతీకా డమరుకమేనని అన్నారు. ఆధ్యాత్మికత అంటే ముక్కుమూసుకుని తపస్సు చేసుకోవడమే కాదని, జీవితానికి సరైన మార్గం, దారిచూపించేదని స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంలో ఆత్మవిశ్వాసం, సంకల్పం, దైవానుగ్రహం, కర్మఫలం ఇమిడి ఉన్నాయన్న అవగాహన ప్రతీఒక్కరికి తెలియాలని, విషయానుగ్రహం లేకుండా దానిలో విశ్వాసం రాదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, ఎంవిఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సాహితీవేత్త విహారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హర్యానా రాష్ట్ర పూర్వ గవర్నరు బండారు దత్తాత్రేయ గౌరవ అతిథులు గోపాలకృష్ణ, డా. సి.ఎన్.గోపినాథ్‌రెడ్డి, డా. అజయ్‌మిశ్రా, బండారు విజయలక్ష్మి, సుధామ, ఫౌండేషన్ మట్టిగుంట వెంకటరమణ, డా. మార్కండేయులు, డా. లక్ష్మీకాంతంతో కలిసి ప్రముఖ సాహితీవేత్త డా. జనువాడ రామస్వామి రచించిన డమరుకం పద్య కవితా ఖండికలను ఆవిష్కరించి డా. లక్ష్మీకాంతంను ఘనంగా సత్కరించి తొలిప్రతిని అందించారు. అనంతరం రచయిత డా. జనువాద రామస్వామిని ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న దత్తాత్రేయ, విహారి, సుధామ, అజయ్‌మిత్రా, విజయలక్ష్మి తదితరులు

## నేటి నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

### బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్

**ముషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** నేటినుంచి ముషీరాబాద్ నియోజకవర్గం, భోలక్‌పూర్‌లోని ఘంటసాల క్రీడామైదానంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం క్రీడాప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం, మెగా స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో భాగంగా అక్షర స్ఫూర్తి ఫౌండేషన్ సౌజన్యంతో, ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ బ్యాడ్మింటన్ పోటీలను శనివారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు వివరించారు. పోటీలలో అండర్ 15 బాల,బాలికలు, అండర్ 40 పురుషుల టీంలు పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ బహుమతులు, మెడల్స్, ప్రశంసాపత్రాలను అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు పోటీలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేసన్ చేసుకోవాలని కోరారు. సమావేశంలో గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వి.నవీన్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఎం.ఉమేస, ఆనంద్‌రావు, సాయికుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, ప్రశాంత్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

**హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త :** దీర్ఘకాలికంగా పెండింగ్‌లోఉన్న జలమండలి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో చేర్చించి పరిష్కరించడానికి కృషి చేయాలనీ ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖర్ ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి డా.జి.సంజీవరెడ్డికి విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ లోని అయన నివాసంలో మొగుళ్ళ రాజిరెడ్డి తదితరులు కలసి తెలుగు నూతన సంవత్సర శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వెంటనే జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు జరపాలని, వాటర్ బోర్డు విస్తరణ నేపథ్యంలో ఏర్పడుతున్న పరిపాలనా మరియు ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. మహానగరం వేగంగా విస్తరించడంతో వాటర్ బోర్డు పరిధి దాదాపు 300 సెక్షన్లకు పెరిగిందని, ఈ పరిస్థితుల్లో ఉద్యోగుల బదిలీల విషయంలో అనవసరమైన ఆందోళనలు నెలకొన్నాయని యూనియన్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, మెడికల్ గ్రౌండ్స్‌లో ఉన్న ఉద్యోగులు, అలాగే రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా పథకాలు వాటర్ బోర్డు ఉద్యోగులకు కూడా వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని మొగుళ్ళ రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. డా. జి.సంజీవరెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో మాట్లాడి త్వరలోనే సమస్యల పరిష్కారం మరియు ఎలక్షన్స్ నోటిఫికేషన్ విడుదలవుతుందని హామీ ఇచ్చారు.

## సీతారామచంద్రస్వామిని లక్ష్మీనారాయణుడిగా మార్చటం ఘోర అపచారం : స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామిని లక్ష్మీనారాయణుడిగా మర్చాలని కుట్రలు చేయటం ఘోర అపచారమని శ్రీస్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి స్పష్టం చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రామదాసు సాక్షాత్తూ దశరదపుత్రుడైన శ్రీరామచంద్రమూర్తికి దేవాలయం నిర్మించారు తప్ప లక్ష్మీనారాయణుడికి కాదని గుర్తుచేశారు. 2012 నుంచి సీతారామ కళ్యాణంలో అనేక మార్పులు చేశారని, శుభలేఖలో సీతారామకళ్యాణం అనే రాస్తున్నారు, దేవస్థానం పేరు కూడా సీతారామచంద్రస్వామి దేవస్థానం అనే పేరు ఉంటుంది, కానీ సీతమ్మతల్లిని, శ్రీరామచంద్రుని అలంకరణ చేసిన తరువాత, కళ్యాణ సమయంలో సీతారాములు అదృశ్యం చేసి, లక్ష్మీనారాయణుల కళ్యాణం జరపటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీతారామచంద్రుల గోత్ర ప్రవరలు కూడా మార్చివేసి, లక్ష్మీనారాయణుల గోత్రప్రవరలు చెప్పుచున్నారని, ఇది సీతారామచంద్రులకు చేస్తున్న ఘోర అపచారమని, ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై అనేక మంది అధికారులను, ప్రభుత్వ సలహాదారులను సంప్రదించినా ఎటువంటి ఫలితం లేకపోవటంతో, చివరకు కోర్టును ఆశ్రయించవలసి వచ్చిందని తెలిపారు. కోర్టులో ఐదుగురితో దీనిపై కమిటీ వేయమని జడ్జి ఆదేశించారని, ఆ కమిటీ 2024లో ప్రారంభమయితే, మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని సూచించారని గుర్తు చేశారు. ఆ కమిటీ సభ్యులు భద్రాద్రికి వెళ్లి అక్కడ అందరినీ కలసి, ఒక నివేదిక తయారుచేసి, 2024 జూన్ 20వ తేదీ దేవాదాయశాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీకి సమర్పించటం జరిగిందని తెలిపారు. ఇంతకాలం గడిచినా ఆ కమిటీ రిపోర్ట్‌ను హైకోర్టుకు ఎందుకు సమర్పించటం లేదని, దీనిపై కోర్టు ధిక్కారణ కేసు కూడా వేయటం జరిగిందని, లీగల్ నోటీసులు కూడా ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. భద్రాద్రిలో జరుగుతున్న ఈ ఘోర అపచారంపై ప్రభుత్వం, అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావటం లేదని అన్నారు. చివరకు సీతారామచంద్రస్వామి కళ్యాణం అంటూ ముఖ్యమంత్రిని సైతం తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. కళ్యాణంలో సీతమ్మతల్లికి ఇచ్చే మూడు మంగళసూత్రాలు కూడా ఒకటి జనకమహారాజు, ఒకటి దశరథ మహారాజు తరఫున, మరొకటి భక్తుల తరఫున ఉండాలని, కానీ ఇప్పుడు మూడు మంగళ సూత్రాలు కేవలం రామదాసు తరఫున అనే చెబుతున్నారని గుర్తుచేశారు. ఒక ప్రణాళిక ప్రకారం భక్తరామదాసు కట్టించిన సీతారామచంద్రస్వామి దేవాలయంను లక్ష్మీనారాయణస్వామి దేవాలయంగా మార్చివేసే కుట్రలుగా అందరికీ అర్థమవుతోందని అన్నారు. ఒక రామదండుగా,రామవానరసేనగా కదిలి, ప్రతి రామభక్త ఇంటికి వెళ్లి, అపచారంను తెలియచేస్తామని, భద్రాద్రిలో జరుగుతున్న అపచారాలను శాంతియుతంగా తిప్పికొడతామని, సీతారాముల కళ్యాణాన్ని అక్కడే చేసేందుకు మేమంతా సిద్ధమవుతామని స్పష్టం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, దీనిపై ఒక ప్రకటన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భద్రాచల ప్రాంత పరిరక్షణ సమితి ఛైర్మన్ శంకర్‌రెడ్డి,లత, ఆత్మప్రియా నందస్వామి, సుధాకర్, హిందూజాగరణ యాదిరెడ్డి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం సర్కిల్‌లో జోనల్ కమిషనర్ తనిఖీ

**జీడిమెట్ల, మార్చి 20, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పర్మార్ పింకేష్‌కుమార్ లలిత్‌కుమార్ శుక్రవారం గాజుల రామారం సర్కిల్ పరిధిలో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులను సమీక్షి ంచడంతోపాటు, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. సర్కిల్‌ను శుభ్రంగా, చెత్త రహితంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని శానిటేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్‌కు ఆదేశాలు జారీచేశారు. అనంతరం గాజులరామారం సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అవసరమైన మెరుగుదలలు చేపట్టాలని సూచించారు. తనిఖీలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, యూబీడీ విభాగాలతోపాటు సంబంధిత శాఖల అధికారులు, డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీకాంతి తదితరులు పాల్గొన్నారు.



పృథ్వీరాజ్‌ను సత్కరిస్తున్న దామోదర్‌గుప్తా, రమణారావు, రాజు

## ప్రకృతితో మమేకమైనది ఉగాది పండుగ

### రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా

**రవీంద్రభారతి, మార్చి 20 ప్రభాతవార్త :** భారతీయ సనాతనధర్మం, సంప్రదాయ పండుగలు ప్రకృతితో మమేకమైనవేనని, ఎంతో వేడుకగా షడ్రుచులతో జరుపుకుంటున్న ఉగాది తెలుగుజాతి నూతన సంవత్సర మొదటి పండుగని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. భారతీయ సంస్కృతి శాస్త్రీయ సంప్రదాయ కళలను కాపాడుకుంటూ ముందుతరాలకు అందజేయాల్సిన అవసరం ఉందని, గ్లోబల్ ఈవెంట్స్ వ్యవస్థాపకుడు లయన్ కె.వి.రమణరావు తమసంస్థల ద్వారా జాతీయ రవీంద్రభారతి కళామందిరాన్ని అందించి ఉగాది, శ్రీరామనవమి వేడుకలతో ఆయా కళలను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు విద్యతోపాటు ముఖ్యంగా కళలను, క్రిడలను, యోగ తదితర భారతీయ సంప్రదాయ కళలను వాళ్ల ఆసక్తిమేరకు విధిగా నేర్పించాలని, విద్యతోపాటు వీటికీ ఎంతో ప్రాముఖ్యత, మెరుగైన ఎన్నో అవకాశాలున్నాయని గుర్తుచేశారు. గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో లయన్ కె.వి.రమణారావు నేతృత్వంలో ఉగాది, శ్రీరామనవమి వేడుకలు కళాకారులు వివిధ సాంస్కృతిక కళాప్రదర్శనలతో అంగరంగ వైభవంగా నేత్రపర్వం కావించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోలేటి దామోదర్‌గుప్తా, విశిష్ట అతిథి పృథ్వీరాజ్, ఆత్మీయ అతిథులు ఎస్.ఎస్.రాజు తదితరులతో కలిసి ముందుగా వివిధ భాషల్లో 150కిపైగా సినిమాలో నటించి గొప్ప పేరుప్రఖ్యాతులు గడించిన పృథ్వీరాజ్‌ను ఘనంగా సత్కరించి హానర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నమోదు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం నేటి కళాప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారుల గురువులను జ్ఞాపికలతో, కళాకారులను ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.

## కొంపల్లి సర్కిల్‌లో ట్విన్ బిన్స్ తప్పనిసరి

### ఉల్లంఘిస్తే రూ.25,000 జరిమానా

**కొంపల్లి, మార్చి 20, ప్రభాతవార్త :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్56లో నివసించే గృహ యజమానులు, దుకాణదారులకు జిహెచ్ఎంసి అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ట్విన్ బిన్స్(రెండు చెత్త బుట్టలు) నిర్వహించాలని సూచించారు. కొన్ని నెలలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కొంతమంది పాడైన బిన్స్, ట్రేలు, సంచులు ఉపయోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, ఇది సరైన విధానం కాదని స్పష్టం చేశారు. నేటి నుంచి ప్రతి ఇంటిలో ట్విన్‌బిన్స్ తప్పనిసరిగా ఉండాలని హెచ్చరించారు.

దుకాణదారులు తమ దుకాణాల ముందు చెత్త బుట్టలు ఏర్పాటు చేసి, వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా చూడాలని సూచించారు. గృహాలు, దుకాణాల్లో ఉత్పత్తి అయ్యే చెత్తను స్వచ్ఛ ఆటో డ్రైవర్‌కే అప్పగించాలనీ, రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని తెలిపారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో జిహెచ్ఎంసి అధికారులు రూ.25,000 వరకు జరిమానా విధించనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా, కొంపల్లి సర్కిల్ పరిధిలోని ప్రతి దుకాణదారుడు జిహెచ్ఎంసి నుంచి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేకుండా దుకాణాలు నిర్వహించరాదని అధికారులు స్పష్టం చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**పేట్‌బషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ డివిజన్‌తో పాటు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పనిచేసే నాయకులు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అని బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ 15 మంది లబ్ధిదారులకు సుమారు 6 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు వనం శ్రీనివాస్, ఎండి. నజీరుద్దీన్, జలిగం రాకేష్, కళ్లెం శ్రీనివాస్, రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో జర్నలిస్టులకు మొండి చెయ్యి

### టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం, నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరిం చిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్ల బిల్లులు కూడా చెల్లించకపోవడం విచారకరమని అదే విధంగా మీడియా అకాడమీకి బడ్జెట్లో ఏమి చెప్పలేదని ఆయన తెలిపారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ కార్యక్రమాల అంశాలేమీ చెప్పలేదని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలని ఇళ్ల స్థలాలు, తమిళనాడు తరహాలో పెన్షన్లు కేటాయించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పెడచెవిన పెడుతూ జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ బడ్జెట్ పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, తక్షణమే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన తెలియజేయాల్సి వస్తుందని హెచ్చరించారు.







**IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**O.S.No. 127 OF 2026**

**Between:**
P. Girija & others ...**Plaintiffs**
**AND**
The Tahsildar, Hayathnagar Mandal, Ranga Reddy District & another ..**Defendants**

To
ALL CONCERNED ...**Defendant No.2**

Please take notice that the above Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of Late. P. MURALI KRISHNA MURTHY S/o. Late P. Gurunadha Rao IN RESPECT OF SUIT SCHEDULE PROPERTY, who died on 17-04-2012 at his residence. That the said matter has been posted on 24-04-2026 for any claim persons appearance. If any person(s) having any objection or claims, they may appear before the Hon'ble Prl. Senior Civil Judge, Ranga Reddy district court on 24-04-2026 at 10:30 AM, either in person or through advocate, otherwise the matter will be decided basing on the documents available on record in your absence.

**SUIT SCHEDULE PROPERTY:** All that part and parcel of Plot No.100 bearing H.No. 6-5-287 in Category II in Phase V of the Vanasthalipuram Residential Complex (Survey No. 201 of Sahebnagar Kalan Village, HayathnagarTaluq, R.R.District) under registration Sub-Dist. Hyderabad East in Vanasthalipuram Panchayat, admeasuring 216 Sq.mtrs out of 259.2 Sq.yards and bounded by: North: Plot No. 99. South Plot No. 101. East: Road of 9 Mtrs. West: Plot No. 71

**//By Order of the Court//**
**M/s. P. VENKAT CHAITANYA ADVOCATE**
Office:- H.No. 3-1-163, Ashraya Apartments, Gautham Nagar, Road No.3, Saroor Nagar, L.B.Nagar, Hyderabad-500074.
**Cell: #9121442286**
Email: venkatchaitanya4576@gmail.com

**IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD.**
**O.S.No.552 of 2024**

**Between:-**
M/s. Manjira Finance Pvt. Ltd., (Formerly known as Manjira Finance Private Limited) Rep by its Manager, Sri. Pothula Srikanth, S/o.Sri. Pothula Pochaiah, Office at#1-2-597/2, Barafbagh Colony, Domalguda, Hyderabad - 500 029. ...**Plaintiff**
**And**
Sri. Srinivas Awari & Others ..**Defendants**

Smt. Vijaya Bhargavi Makam, W/o.Sri Chandra Shekar Makam Aged about 40 years, R/o.H.No.17-1-386/1/S/52,Road No.3(or No.1) Green Park Colony, SN Reddy Nagar, Saroor Nagar, Champapet, Hyderabad-500082, Mobile No: 9885351643 ..**Defendant No.3.**

Whereas the above named Plaintiff filed the Suit against you for recovery of Rs.10,43,615/-. The above Suit is posted to 31-03-2026 for your appearance. You are hereby Summon to appear either in person or through pleader with your defence if any at 10.30.A.M. On the above said date before the Hon'ble Court, failing which the above said Execution Petition will be heard and determined exparte.

**"BY ORDER OF THE HON'BLE COURT"**
**Sri.B.Janakiramulu @ JK,** Advocate,
Office at:#3-5-873, AG-23, Ground Floor, A Block, Mathrusree Apartment, Hyderguda, Basheerbagh, Hyderabad - 500029.

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**

నిట్ నెం. 69. పనిపేరు : GHMC, అత్తాపూర్ సర్కిల్ & రాజేంద్రనగర్‌లో బ్లూ షీట్స్ ఫిక్సింగ్ మరియు ఏర్పాటు యొక్క 1 నం. పనుల కొరకు. అంచనా మొత్తం/ECV : రూ.5.60 లక్షలు. డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ మరియు సమయం : 20.03.2026 సా.4.30గం. వద్ద. బిడ్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం : 25.03.2026 సా.4.40గం. వద్ద. EE/SE పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్, GHMC, సెల్ నెం. 9989930608. ఇ-మెయిల్ id-eec11.ghmc2@gmail.com.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్, GHMC.

DIPR.NO. 17375-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 20.03.2026

**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, DEEPTHI W/o. Mahaveer Naveen Chand R/o. 10-7-49, Line Bazar, Chilkalguda, Sec-bad-3. Have Changed my name from DEEPTHI (Old Name) to DEEPTY (New Name) for all record purposes.

★ I, SANJAY KUMAR S/o. SAMPATHRAJ R/o. 10-7-49, Line Bazar, Chilkalguda, Sec-bad-3. Have Changed my name as SANJAY KUMAR (Old Name) to SAMPATHRAJ SANJAY KUMAR (New Name) for all record purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S. No. 580 of 2025**

Between :-
**Mr. Kasuba Mahesh** ...**Plaintiff**
V/s.
**1) The Mandal Revenue Office,** Shaikpet Mandal
**2) All Concerned** ...**Defendants**

Please take notice that the Plaintiff herein has filed the above Original Suit on the file of Hon'ble II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT At Hyderabad to declare Plaintiff is the only Son and Legal Heir of Late Smt. Kasuba Surya Kumari and Late Mr. Kasuba Siddi Ramulu.

The above Suit stands posted on **23-03-2026.** You are hereby directed to appear before Hon'ble II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT HYDERABAD DISTRICT, at Hyderabad in person or by a pleader. Take notice that in default of your appearance the above original petition will be determined and heard in your absence.

// By Order of the Court //
**KASARLA SAITEJA ADVOCATE**
FLAT No.302, Pavani Indradhanush, Road No.2, Banjara Hills, Hyderabad-500034
**MOBILE NO. 9014498441**
**KASARLASAITEJA4 @GMAIL.COM**

**IN THE COURT OF HON'BLE I SENIOR CIVIL JUDGE AT: CITY CIVIL COURT, HYDERABAD**
**S.O.P. No. 25 OF 2026**

Between:
**Mudigonda Indira** ...**Petitioners**
AND
**State Bank of India & Others** ...**Respondents**

**PUBLIC NOTICE**

It is hereby informed to General Public that, the above Petitioners ie., 1. Mudigonda Indira and 2. Mudigonda Suguna Sindhuja have filed a suit S.O.P. No. 25 of 2026 against State Bank of India, Vidya Nagar Branch and all other concerned on the file of Hon'ble I Senior Civil Judge at City Civil Court, Hyderabad, seeking grant of Succession Certificate in favour of Petitioner No. 1 in respect of PPF Amount standing in the name of Late Sri. Mudigonda Venkata Subramanyam (DOD: 12.10.2025).

**Schedule of Securities:**
PPF Account bearing A/c No: 10012474882 with a balance of **Rs. 74,22,984.41/-** (Rupees Seventy Four Lakhs Twenty Two Thousand Nine Hundred and Eighty Four and Forty one paisa only) on his name in State Bank of India. Any person having objection shall appear before the above court on **24-04-2026 at 10.30 A.M.**, either in person or through counsel, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
**M/s. LEGALLINES AND ASSOCIATES**
Office No.28, Raghava Ratna Towers, Periphery, Chirag Ali lane, Abids, Hyderabad-500 001, Telangana.
**Ph No: 9110385865, 9885123310**
Email: madhaviadvocate.mrg@gmail.com

**PUBLIC NOTICE**

It is hereby informed all the public that, I **Pramod Kumar Kethan** S/o. Late Mohan Lal Kethan, aged 58 years, R/o. H.No. 7-2-532/A, SRT 311, Sanathnagar, Balanagar, Rangareddy - 50018, Telangana State, Aadhaar No. 402554226568, on 01-06-2025, while I was shifting from above said residence to H.No. 7-2-287/16/A, Kailash Nagar, Sanathnagar, Balanagar, Rangareddy-500018, Telangana State, with my all house materials and documents, wherein in between I lost my Original link documents of H.No. 7-2-532/A, SRT 311, Sanathnagar, Balanagar, Rangareddy-500018, Telangana State, bearing registered document No. 3651/1984, registered at R.O. MJ Market, Hyderabad, on 30th day of June, 1984 and registered document No. 4099/1984, registered at R.o, MJ Market, Hyderabad, on 27th day of July, 1984.

If anyone obtained the above said lost property link documents please hand over to me and my Contact No. **9908196792.**

**Sd/- S. Shivaleela (Advocate)**
R/o 9-9-3/10, Reddy Colony, Champapet, Rangareddy District, T.S.-500059

**IN THE COURT THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE – CUM – X ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT: MEDCHAL**
**O.S.NO. 60 of 2026**

BETWEEN:
**Ega Padma & 2 Others** ...**Plaintiffs**
AND
**The MRO, Kukatpally & Ors** ...**Defendants**
**D-2 ALL CONCERNED**

**PUBLIC NOTICE**

The Plaintiffs had filed the above suit declaration to declare the Plaintiffs as the legal heirs of deceased Late Smt. Putti Suvarna who expired on 12/02/2025. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Suit and the matter is posted to **06.04.2026 at 10.30 a.m.** Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)
**Sd/- S. SRIDEVI, Advocate**
#C-215, Papireddy Nagar, Jagathgirigutta, Hyderabad - 500037

## ముస్లింకు రంజాన్ కానుకలు పంపిణీ : బన్నాల ప్రవీణ్



ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేస్తున్న బిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త :** రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పలువురు మసీదు కమిటి నేతలతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లోని ముస్లిం సోదరీ సోదరీమణులకు ఇంటింటికి వెళ్లి రంజాన్ తోఫాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. పండుగ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బాలు, జిల్లా ప్రవీణ్ ,చిన్న, మసీదు కమిటి నాయకులు ఫారుక్, ఎండి అక్రమ్, ఆజాద్, బాబా బాయ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో లబ్దిదారులకు ఎల్‌ఒసి జారీ



లబ్దిదారులకు ఎల్‌ఒసి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నేత బోసాని పవన్ కుమార్ తదితరులు

**రామంతాపూర్, మార్చి 20 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య పరంగా ఆర్థిక సహాయం అందించే దిశగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బోసాని పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ శ్రీనగర్ కాలనీకి చెందిన మమత అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవ తీసుకుని ఆమెకు రూ.2లక్షల ఎల్‌ఒసి పత్రం జారీ చేశారు. ఎల్‌ఒసి పత్రాన్ని బోసాని పవన్ లబ్దిదారులకు అందజేశారు. ఎల్‌ఒసి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స పొందే అవకాశం కల్పించారని తెలిపారు. ఈ వీది విధానం ద్వారా పేద రోగులకు ముందస్తు డబ్బు చెల్లించకుండా ఆసుపత్రుల్లో చికిత్స పొందే సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.దయాకర్ రెడ్డి, గణేష్ యాదవ్, పాండు, ఆనంద్ యాదవ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న అర్చకులు శంకరశర్మ



ఉగాది పురస్కారం అందుకుంటున్న అర్చకులు శంకరశర్మ

**సైదాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవస్థానం ముఖ్య అర్చకులు పాలా శంకరశర్మ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. రవీంద్రభారతిలో ఉగాదినాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు చేతుల మీదుగా శంకరశర్మ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## భూలక్ష్మినగర్‌లో మోడల్ జిమ్ ప్రారంభం



మోడల్ జిమ్‌ను ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ భూలక్ష్మి నగర్ కమ్యూనిటిహాల్‌లో రూ. 14లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మోడల్ జిమ్‌ను మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తకాపు అరుణ మాట్లాడుతూ యువత కేవలం చదువుపైనే కాకుండా ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్త వహించాలన్నారు. వ్యాయామశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరజ్ అప్సంగికర్, సాయికిరణ్, రాజారాం, దిలీప్, రాజు, శ్రీను, రితిక్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ, అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ గంగా బాలాజీ, ప్రధాన కార్యదర్శి తల్లం శ్రీకాంత్ తదితరులు.

**మలక్ పేట, మార్చి 20, ప్రభాతవార్త:** మలక్ పేట్ లోని శ్రీశ్రీశ్రీ గరుడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ చాంబర్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేకూరి వెంకటరమణ, శ్రీ శ్రీ శ్రీ గరుడ అభయ ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ గంగా బాలాజీ, ప్రధాన కార్యదర్శి తల్లం శ్రీకాంత్ తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతినిత్యం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న శ్రీరామనవమి వేడుకలను దేవాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ నిలయంలో ఘనంగా కొనసాగుతున్న శ్రీరామ నవమి మహోత్సవాలు

**సైదాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ గడ్డిఅన్నారం ఏపిఏయు కాలనీలోని ధర్మ నిలయంలో శ్రీరామ నవమి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ఉదయం నగర సంకీర్తన, శ్రీరామ పూజ, ఏక రుద్రము, శ్రీ వినాయక, శ్రీ సీతారామ చంద్రస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి హోమము, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము నిర్వహిస్తున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నప్రసాదము ఏర్పాటు చేశారు. ప్రతి రోజు విశేష కార్యక్రమాలలో భాగంగా 20వ తేది శుక్రవారం సాయంత్రం ఆలిండియా రేడియో హరికథకులు పి.రమణ భాగవతార్‌చే భక్తి గొప్పదా..శక్తి గొప్పదా ..హరికథ, 21వ తేది శనివారం సాయంత్రం రంజని సిస్టర్స్‌చే భజన సమ్మేళనం, 22వ తేది ఆదివారం సాయంత్రం సుమిత్ర యూత్ అసోసియేషన్‌చే శ్రీరామ పాదుకా పట్టాభిషేకం నాటకం, 23వ తేది సోమవారం సాయంత్రం మద్దన్నపేట భజన మండలిచే శ్రీ సీతా రామచంద్రుల ఊరేగింపు, 24వ తేది మంగళవారం సాయంత్రం జనరంజని వారిచే వీర అభిమన్యుడు బుర్రకథ, 25వ తేది బుధవారం సాయంత్రం



ఏపిఏయు కాలనీలోని ధర్మనిలయం

వై.ఎస్.రామకృష్ణ బృందంచే భక్తి గానాలహరి, 26వ తేది గురువారం సాయంత్రం నర్సింహారాజుచే ఎదురుకోలు, 27వ తేది శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణం ఉంటుందని స్వాదిష్ట సేవా సమితి ప్రతినిధులు మడిగల విజయ భాస్కర్‌రెడ్డి, పి.శ్రీధర్‌రెడ్డి, ఆర్.రమేష్ రాజు, పటాలె నవీన్‌లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని వారు కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు : పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు అకర్షితులపై పలువురు పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ లక్ష్మినారాయణ కాలనీ పలువురు పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని, సిఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీ నేతలు రాములు, సత్తయ్య, వెంకటయ్య, బిక్షపతి, సత్యనారాయణ, రఘుపతి రెడ్డి, ప్రశాంత్, నరేష్, జాకర్, లింగాచారి, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, బొడ్డు రఘు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు లూకాస్, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, గణేష్



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న లక్ష్మినారాయణకాలనీ నేతలు

నాయక్, ఉపేందర్ రెడ్డి, ఆగం రెడ్డి, మొలకలపల్లి రాజేష్ ముదిరాజ్, సుంకు శేఖర్ రెడ్డి, విజయకుమార్, బాలయ్య బాబు, కిషన్ నాయక్, సత్తిరెడ్డి, రాజన్న, ధర్మేందర్ నాయక్, జంగయ్య, వాసు నాయక్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు బడ్జెట్‌లో స్పష్టత లేదు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**నేరెడ్ మెట్ , మార్చి 20,ప్రభాతవార్త** ప్రజల అవసరాలను గుర్తించి హామీలు ఇవ్వడం, వాటిని అమలు చేయడం సమర్థ పాలన లక్ష్యమని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వ ఆరు హామీల అమలు విషయంలో ఎలాంటి స్పష్టత కనిపించలేదని ఆయన విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం నిరక్ష్యం ప్రదర్శిస్తున్నదని, ముఖ్యంగా నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల భరోసా ఇచ్చినా బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం కూడా ప్రస్తావనకు రాకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీల్లో ఒక్కదానికైనా తగిన కేటాయింపులు లేకపోవడం గమనార్హమన్నారు.ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ దిశగా చర్యలు కనిపించడం లేదన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. బీసీ సంక్షేమానికి ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పినా, గత రెండు బడ్జెట్లలో ఆ మేరకు నిధులు ఖర్చు కాలేదని తెలిపారు.ఆరు హామీలను అమలు చేశామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, చేయూత, మహాలక్ష్మి వంటి పథకాల ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం విచారకరమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతుల కోసం తగిన కేటాయింపులు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

## వందేమాతరం గీతాన్ని వాకౌట్ చేసిన ఎంఐఎం ఎమ్మెల్యేను సస్పెండ్ చేయాలి

**సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభలో వందేమాతర గీతం ఆలాపన సమయంలో వాకౌట్ చేసి ఎంఐఎం ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని తెలంగాణ బిజెపి కో-ఆపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొలన్ శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బడంగ్‌పేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఎంఐఎం ఎమ్మెల్యేల తీరును తప్పుబట్టారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా జాతీయ గీతం వందేమాతర గీతం ఆలపిస్తున్న సమయంలో ఎంఐఎం సభ్యులు బాయ్‌కాట్ చేయడాన్ని బిజెపి ఖండిస్తున్నదని తెలిపారు. వందేమాతరాన్ని అవమానించే విధంగా ప్రవర్తించిన ఎంఐఎం గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ గీతాన్ని గౌరవించాల్సిన బాధ్యత దేశ పౌరులందరిపై ఉంటుందనేది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఐఎం



సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ శంకర్‌రెడ్డి

ఎమ్మెల్యేల వైఖరి వారి పార్టీకి సిగ్గు చేటని శంకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో దేశపాక జగన్, రాకేష్ కృష్ణ, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప కాలనీ రోడ్డును పునర్నిర్మించాలి : సిపిఎం



బీరప్ప కాలనీ అధ్వాన్న రోడ్డును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త:** అధ్వాన్నంగా మారిన బడంగ్‌పేట్ బీరప్ప కాలనీ ప్రధాన రోడ్డును పునర్నిర్మించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ బాలాపూర్ మండల ఇంఛార్జి గోరెంకల నర్సింహ, మండల కమిటీ సభ్యులు దాసరి బాబు, వి.శేఖర్ యాదవ్, సుంకోజు యాదగిరిచారిచారి తదితరులు బీరప్ప కాలనీ ప్రధాన సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలతో వారు పాదయాత్రలు చేసి సమస్యల పరిశీలన జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రైనేజీ, మంచి నీటి పైపుల ఏర్పాటు కోసం బీరప్ప కాలనీ ప్రధాన రోడ్డులో తవ్విన గోతులను సరిగ్గా పూడ్చి ప్యాచ్ వర్కులు చేయకపోవడం రోడ్డు అధ్వాన్నంగా మారిందని అన్నారు. ఈ రోడ్డులపై ప్రయాణం నరకంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోడ్డును అధికారులు, ఏ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యరక్రమంలో బడంగ్‌పేట్, మీర్‌పేట్ పార్టీ నాయకులు మల్లికార్జున, నీలం వెంకయ్య, బురాన్, ఆదం తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాలాల పరిశీలన



మల్లాపూర్ సమీపంలోని బాలాజీనగర్ వద్ద ఫిరంగి నాలా ఆక్రమణలను పరిశీలిస్తున్న అధికారులు

**సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో అధికారుల బృందం నాలాల పరిశీలన జరిపింది. శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రళ ఆదేశాల మేరకు బడంగ్‌పేట్ సర్కిల్ సరస్వతి ఆధ్వర్యంలో అధికారుల బృందం మల్లాపూర్ సమీపంలోని బాలాజీనగర్ ఆర్‌సిఐ రోడ్డు పక్కనున్న ఫిరంగి నాలాను పరిశీలించింది. కల్వర్టు కింద నాలాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని అధికారులు పరిశీలించారు. అదే విధంగా ఆక్రమణకు గురైన ఫిరంగి నాలా స్థితిగతులను కూడా పరిశీలన జరిపారు. ఈ మేరకు నాలాలో పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగింపుకు చర్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ కిరణ్‌కుమార్, ఎఇఇ హరీష్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

### ఈటల రాజేందర్ కు హార్దిక జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**నేరెడ్ మెట్,మార్చి 20, ప్రభాతవార్త:** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా వినాయకనగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేటలోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు శాలువా, పూలగుచ్ఛంతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈటల రాజేందర్ ప్రజా సేవలో విశేష పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండి ప్రజల ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడిగా కొనసాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మంగేష్, ఓం ప్రకాష్, జగదీశ్ చారి, సంతోష్, సాయి సురేష్, సుమలత, మహేష్, ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక : ఎమ్మెల్యే బలాల



ఎమ్మెల్యే అహ్మద్ బలాలను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ సలాం షాహిద్ తదితరులు

**మలక్ పేట, మార్చ్ 20,ప్రభాతవార్త:** రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చంచల్ గూడ లోని చౌవునీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సలాం షాహిద్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో షెహరి విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ పండుగలు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపాలని వివరించారు. ఇఫ్తార్ విందులు ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ఉత్సవాలను జరుపుకోవాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సంతోషంగా, సుఖంగా ఉండాలని, ప్రజలందరూ ఐక్యతగా ఉండి అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. మలక్ పేట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. మలక్ పేట నియోజకవర్గం ప్రజలకు ఉగాది పండుగ, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ సలాం షాహిద్ మాట్లాడుతూ ఇఫ్తార్, షెహరీ విందులతో ఐక్యత, అప్యాయత, ప్రేమాభిమానాలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుపై రాకపోకలకు అడ్డుగా ఉన్న మట్టి కుప్పల తొలగింపు



పనులు పర్యవేక్షిస్తున్న మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** ప్రియదర్శిని పార్కు నుండి ఎల్‌బినగర్ వరకు చేపడుతున్న పైప్‌లైన్ పనుల వల్ల రంజాన్, హనుమాన్ జయంతి రోజు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అధికారులను కోరడంతో శుక్రవారం అధికారులు రోడ్డుపై రాకపోకలకు అడ్డుగా ఉన్న మట్టి కుప్పలను తొలగిస్తూ, గుంతలను సరిచేసే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినోభా నగర్‌లో ఉగాది వైభవం

### - వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పంచాంగ ఆవిష్కణ



**నేరెడ్ మెట్ , మార్చి 20, ప్రభాతవార్త :** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన తెలుగు సంవత్సర ఆరంభాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మరియు ఉప ఆలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీహరి ఆచార్య గారు పంచాంగ శ్రవణం చేసి, నూతన సంవత్సర ఫలితాలను భక్తులకు వివరించారు.పంచాంగ పుస్తక ముద్రణకు సహకరించిన ఆనంద్ బాగ్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, ఎస్ఎల్ కన్స్ట్రక్షన్స్, మల్లికార్జున స్టీల్ ట్రేడర్స్, మారుతి టూర్స్ ట్రేడర్స్ యజమానులతో పాటు ఉగాది ఉత్సవ కన్వీనర్ శ్రీ ఎం.డి. లక్ష్మీ ్మనారాయణను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని ఉగాది ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : పగిళ్ల నర్సింగ్

**మలక్ పేట, మార్చ్ 20, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని మలక్ పేట్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పగిళ్ల నర్సింగ్ పేర్కొన్నారు. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మలక్ పేట్ నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పగిళ్ల నర్సింగ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గ్రేటర్ లో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కెటిఆర్ కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా బిఆర్ఎస్ నాయకులు పగిళ్ల నర్సింగ్ .

## హరిహర క్షేత్రంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రావణం కార్యక్రమం



హరి హరి క్షేత్రంలో పంచంగ శ్రావణం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు కాసుల చంద్రశేఖర శర్మ, మంగళగిరి శ్రీనివాసచార్యులు , చిత్రంలో దేవాలయం చైర్మన్ సుగురు రమేష్ తదితరులు

**మలక్ పేట , మార్చ్ 20, ప్రభాతవార్త :** మలక్ పేట పల్టాన్ లోని శ్రీ హరి హర క్షేత్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రావణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయం అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు,కాసుల చంద్రశేఖర శర్మ తదితరులు పంచాంగ పఠనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పంచంగ శ్రావణం కార్యక్రమాన్ని అలకించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ఇఓ జోషి మార్తాండ రావు, చైర్మన్ సూగురు రమేష్, దేవాలయం సభ్యులు శెట్టి విజయకుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రోడ్డ రమేష్, రేణు అగర్వాల్, పారిజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీ హైస్కూల్ లో స్పోర్ట్స్, స్కాలర్ షిప్ టెస్ట్

### ఉతీర్ణులైన విద్యార్థులకు 50 శాతం ఉపకార వేతనం

**హయత్ నగర్, మార్చి 20 ప్రభాతవార్త :** హయత్ నగర్ లోని జీహై స్కూల్ లో 1 నుండి 9వ తరగతి మరియు 11వ తరగతి విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ నుండి నెల రోజుల పాటు స్పోర్ట్స్, స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలో ఉతీర్ణులైన విద్యార్థులకు పాఠశాల తరపున 50 శాతం ఉపకార వేతనం అందించ నున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని, ఆసక్తి గల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## 22న పిచ్చుక గూళ్ళు, నీళ్ళ మూకుళ్ళు, గింజలు, బట్ట సంచుల ఉచిత పంపిణీ



**వనస్థలిపురం, మార్చి.20.ప్రభాతవార్త.** మన ఆహార పంటలను ఆశించి వచ్చే చీడపురుగులను తినేసి మనకు ఆహారాన్ని మిగిల్చే పిచ్చుకలను కాపాడుకోవాల్సిన అవసరంలో భాగంగా మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవంను పురస్కరించుకుని జాగృతి అభ్యుదయ సంఘం ప్రతి సంవత్సరం లాగానే ఈనెల 22వ తేది ఆదివారం ఉదయం 9.00గం.లకు మట్టితో చేసిన పిచ్చుక గూళ్ళు, నీళ్ళ మూకుళ్ళు, గింజలు, వస్త్ర సంచులు పంపిణీ చేస్తున్నట్లు జాగృతి ఛైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. సాహెబ్ నగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలని సంక్షేమ సంఘం వారి సహకారంతో కాలనీ గణేష్ మండపం వద్ద నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఈనాటి సన్నాహక సమావేశంలో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పాటి రాంబాబు గౌడ్, ప్రధాన కార్యదర్శి యం.లక్ష్మణాచారి, కాలని ప్రతినిధులు యం.రాజు గౌడ్, బి.శ్రీనివాస్, జైపాల్ నాయక్, సి.హెచ్. లక్ష్మయ్య, ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.సాహెబ్ నగర్ డివిజన్ లోని కాలనీల వాసులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, .. 300/ విలువ చేసే పై కిట్లు కావాల్సిన వారు బి.శ్రీనివాస్: 9959647432 నంబర్ కు ఫోన్ చేసి ముందుగా .. 1/ ఒక్క రూపాయి చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని, వేదిక వద్దకు సకాలంలో విచ్చేసిన ఒక్కో కుటుంబానికి ఒక్క సెట్ మాత్రమే ఇవ్వబడుతుందని భావన శ్రీనివాస్ తెలిపారు.

## న్యూ శ్రీనగర్ కాలనీ మసీదులో రంజన్ తోఫా



**మల్కాజిగిరి మార్చి. 20. ప్రభాతవార్త.** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీనగర్ కాలనీ మసీదులో రంజన్ తోఫా లను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజిద్ కమిటీ సభ్యులు మక్బూల్ ఖాన్, అయూబ్ ఖాన్, రషీద్ భాయ్, మహాథబ్, రఫీక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, పాల్గొన్నారు